# జ్వరాలతో విలవిల!

- గుట్టలో విజృంభిస్తున్న డెంగీ, టైఫాయిడ్
- ప్రతి పది మందిలో ఐదుగురు బాధితులు
- పారిశుద్ధ్య లోపం, ఓపెన్ ప్లాట్‌లలో నీటి నిల్వలు
- దోమల స్వైర విహారం.. రోగాల బారినపడుతున్న జనం

**యాదగిరిగుట్ట :** విష జ్వరాలతో యాదగిరిగుట్ట మున్సిపాలిటీ విలవిలలాడుతోంది. ప్రతి పది మందిలో ఐదుగురు డెంగీ, టైఫాయిడ్‌తో బాధపడుతున్నారు. గడిచిన పక్షం రోజులుగా బాధితుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం లోపించడం, ఓపెన్ ప్లాట్‌లు, వీధులు, ఇతర ఖాళీ స్థలాల్లో డ్రెయినేజీ నీరు నిల్వ ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మున్సిపల్ యంత్రాంగం పారిశుద్ధ్య చర్యలు చేపట్టకపోవడంతో జనం రోగాల బారిన పడుతున్నారు. కొందరు ప్లేట్‌లెట్‌లు పడిపోతుండడంతో హైదరాబాద్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు.

**కారణాలివీ..**

- గణేష్‌నగర్, ప్రశాంత్‌నగర్, అంగడిబజార్, కొత్త గుండ్లపల్లి, పాత గుండ్లపల్లి, యాదగిరిపల్లి, నల్లపోచమ్మవాడతో పాటు పలు కాలనీల్లో ఉన్న ఓపెన్ ప్లాట్‌లలో వర్షం నీరు నిలవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి
- డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, పారిశుద్ధ్యం లోపించింది.
- రోడ్లపైకి మురుగు నీరు చేరుతోంది.


కొత్త గుండ్లపల్లి - శ్రీరాంనగర్ మధ్యలో ఓపెన్ ప్లాట్‌లో నిలిచిన మురుగు నీరు


గణేష్‌నగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

**రోజూ 100 వరకు ఓపీ**

అనారోగ్యం బారిన పడుతున్న వారిలో అధికంగా డెంగీ, టైఫాయిడ్ బాధితులు ఉంటున్నారు. యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజూ 100 మంది ఓపీ వస్తుండగా.. ఇందులో 10 నుంచి 15 మంది విష జ్వరాలతో బాధపడుతున్న వారే ఉంటున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

### దోమల బెడద తీవ్రంగా ఉంది



"మా ఇంటి పక్కనే ఓపెన్ డ్రెయినేజీ ఉంది. మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య చర్యలు చేపట్టకపోవడంతో దోమలు బెడద పెరుగుతుంది. ఇంటి బయట కూర్చోలేకపోతున్నాం. తలుపులు తీస్తే ఇల్లంతా దోమలతో నిండిపోతుంది. అధికారులు స్పందించి పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలి.

-కన్రె శ్యామ్‌కుమార్, బీసీ కాలనీ

### వ్యాధుల బారిన పడుతున్నాం



"నా కుమారుడు హైదరాబాద్‌లో చదువుకుంటున్నాడు. సెలవులు ఉండటంతో ఇటీవల ఇంటికి వచ్చాడు. వచ్చిన రెండు రోజులకే డెంగీ భారిన పడ్డాడు. ఆస్పత్రిలో చూపెట్టి జ్వరం తగ్గాక హైదరాబాద్ పంపించాను. దోమల కారణంగా జనం డెంగీ, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు.

-ఆరె. శంకర్‌గౌడ్, యాదగిరిగుట్ట

## క్లుప్తంగా

### కాంగ్రెస్‌లో పలువురి చేరిక

**వలిగొండ :** మండలం అరూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాకిటి అనంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి అనంత రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గడ్డల కృష్ణ, బోగారం యాదయ్య, బోగారం గణేష్, చాడ స్వామి, వల్లపు స్వామి, బుర్ర నరసింహ, సుక్క ముత్యాలు, సుంకిశాల పరమేశ, బండారు మైపాల్ రెడ్డి, కోడితల కన్నయ్య, జినకల మల్లయ్య, వెలిమినేటి పెంటయ్య, నరసింహ, రమేష్, చిన్న నరసింహ పాల్గొన్నారు.

### యాదాద్రీశుడిని దర్శించుకున్న శాసన మండలి విప్

**యాదగిరిగుట్ట:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని శాసన మండలి విప్ శంభీర్‌పూర్ రాజు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు సంప్రదాయంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వయంభూ, ప్రతిష్ఠా అలంకారమూర్తులను దర్శించుకుని, ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీస్వామిని దర్శించుకున్న శంభీర్‌పూర్ రాజుకు ఆచార్యులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు. అంతకు ముందు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వెంకటయ్య, కొండల్‌రెడ్డి, ఆవుల సాయి యాదవ్ స్వాగతం పలికారు.

### మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

**భువనగిరిటౌన్ :** మున్సిపల్ కౌన్సిలర్ నాయిని అరుణపూర్ణచందర్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట పలువురు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ డ్రెయినేజీ సమస్యపై పురపాలక సంఘ కార్యాలయంలో శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వచ్చిన కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్‌ను పోలీసుల అండతో అరెస్టు చేయించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, నరసింహ, నజీమా నస్రిన్, సలావుద్దీన్, వెంకటేష్ , లక్ష్మి కృష్ణ, కోళ్ల దుర్గా గంగాభవాని పాల్గొన్నారు .

### సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**చౌటుప్పల్ :** మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామంలో రూ.2లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, సర్పంచ్ చిన్నం లావణ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బాలమణిరాంరెడ్డి, శ్రీనివాస్‌చారి, అంజిరెడ్డి, పిసాటి దామోదర్‌రెడ్డి, పిసాటి రజిత, నర్సిరెడ్డి, మనోహర్‌రెడ్డి, చిన్నం మల్లేష్, జెల్ల వెంకటేశం, రవీందర్ పాల్గొన్నారు.

### అర్హులకే సంక్షేమ పథకాలు అందించాలి

**చౌటుప్పల్ :** అర్హులకే సంక్షేమ పథకాలు అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం స్థానిక రంగారెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యంతో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగదేవి సైదులు, బూర్గు కృష్ణారెడ్డి, మోహన్, గడ్డం వెంకటేశం, రాగీరు కిష్టయ్య, చీర్క సంజీవరెడ్డి, మధు, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, అంజిరెడ్డి, అశోక్, బాలరాజు, శ్రీశైలం, యాదమ్మ, అశోక్ పాల్గొన్నారు.

### గుండ్లపల్లిలో వైద్యశిబిరం

**యాదగిరిగుట్ట:** మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో బుధవారం యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వంశీకృష్ణ, పీడీకే వైద్యులు హరీష్, స్వర్ణలతా, ఎస్‌టీఎస్ జ్యోతి, పీహెచ్‌ఎన్, ల్యాబ్ టెక్నీషియన్లు వినయ్ పాల్గొన్నారు.

### మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయం

**వలిగొండ :** మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మల్లేపల్లి, రెడ్లరేపాక, ముద్దాపురం మత్స్యకార సహకారం సంఘాలకు ఉచిత చేపపిల్లలను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం, ఎంపీడీఓ గీతారెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, సామ రాం రెడ్డి, కీసరి సత్తిరెడ్డి, ఎమ్మె లింగస్వామి పాల్గొన్నారు.

### మహిళా బిల్లులో బీసీలకు ప్రత్యేక వాటా కల్పించాలి

**రాజాపేట :** మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. బీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో మహిళా విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మోత్కుపల్లి రాజు, చాడ శ్రవణ్, పాల్గొన్నారు.

### హైస్కూల్లో వంట సామగ్రి చోరీ

**తుర్కపల్లి:** గుర్తుతెలియని వ్యక్తులు తుర్కపల్లి మండలం ముల్కలపల్లి హైస్కూల్లో వంట సామగ్రి చోరీ చేశారు. దుండగులు పాఠశాల గది తాళం పగుల గొట్టి అందులో ఉన్న సుమారు 25 వేల విలువ గల వంట పాత్రలను ఎత్తుకెళ్లారు. ఉదయం ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి చూడగా విషయం వెలుగులోకి వచ్చింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జైనలొద్దిన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.

# బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఆదరించాలి : ఎమ్మెల్యే

**చౌటుప్పల్ :** బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొయ్యలగూడెం, పీపల్‌పహాడ్ గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామస్తులు, పార్టీ నాయకులతో కలిసి సమస్యలను పరిశీలించారు. పలువురిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సీసీరోడ్లు, డ్రెయినేజీల పనులను పూర్తి చేయిస్తామన్నారు. ఇటీవల ఉప ఎన్నికల తీర్పుతో మళ్లీ అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ యాదగిరి, ఢిల్లీ మాధవరెడ్డి, నల్లంకి రాఘవేందర్, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, అంజయ్య, గోపాల్, పాపిరెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.


ఇంజనీరింగ్ అధికారికి సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

# గీత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

**రామన్నపేట :** గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జాతీయ అధ్యక్షుడు జైహింద్‌గౌడ్ తెలిపారు. బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు సింగన్న సత్తన్నగౌడ్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో తాటివనాలను పెంచేందుకు ప్రభుత్వం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొమ్మాయిగూడెంకు చెందిన కప్పల రవికుమార్‌ను ఎన్నుకుని నియామకపత్రాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, సలహాదారులు గోపగోని సారయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశంగౌడ్, ఉపాధ్యక్షుడు పరశురాములు, బుచ్చయ్య, రమేష్‌బాబు, అంజన్నగౌడ్, మీనయ్యగౌడ్, స్వామిగౌడ్, స్వామిగౌడ్, సోమన్నగౌడ్, సత్తయ్య పాల్గొన్నారు.


నియామక పత్రాన్ని అందుకుంటున్న రవికుమార్

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**తుర్కపల్లి:** కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతిఅయోధ్యరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బీల్యాతండ, రాంపూర్ తండాలో నూతన గ్రామశాఖల అధ్యక్షులను ఎన్నుకున్నారు. బీల్యాతండ గ్రామశాఖ అధ్యక్షుడిగా భూక్య రమేష్ నాయక్, రాంపూర్‌తండ గ్రామశాఖ అధ్యక్షుడిగా ధీరావత్ నరేశ్‌నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బిచ్చునాయక్, సేవదళ్ అధ్యక్షుడు ఆశోక్, నాయకులు బోరెడ్డి ఉపేందర్‌రెడ్డి, కోట సురేశ్, పసుల సత్యనారాయణ, మహేశ్‌నాయక్, రాములు నాయక్, లవురి మోహన్, రాజునాయక్, హచ్చునాయక్, లక్పతి, మక్షహన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి**

**భూదాన్‌పోచంపల్లి :** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకరావడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని దేశ్‌ముఖి గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జక్కుల శంకర్, ఉపాధ్యక్షుడిగా జోగు సుధాకర్, ప్రధానకార్యదర్శిగా తోటకూరి యాదగిరి, సహాయ కార్యదర్శిగా దాసర్ల నర్సింహ, కోశాధికారిగా తోటకూరి రవీందర్, సహాయ కోశాధికారిగా ఉడుత ఐలయ్య, కార్యవర్గ సభ్యులుగా దుర్గం కుమార్, కొండల్, చిల్లర రాజు, చిల్లర మహేశ్, లింగస్వామి, దుర్గం రాఘవేందర్‌తో పాటు బూత్‌కమిటీ సభ్యుడిగా గుండ్ల వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం జంగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : నియామకపత్రాన్ని అందజేస్తున్న మల్లేశ్‌యాదవ్

# కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి


ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సిబ్బంది

**ఆలేరురూరల్ :** వైద్యవిధాన పరిషత్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణ కేంద్రంలోని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎదుట వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్‌ను వెంటనే రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీస్‌గా మార్చాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నిఖిల, ప్రసాద్, సుభాషిణి, మంజుల, శివకుమార్, విజయలక్ష్మి, మురళి పలువురు కాంట్రాక్ట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలి

**మోత్కూరు :** ఈ నెల 24న గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించనున్న అమ్మయాది పెండెం ఫౌండేషన్ వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ ఫౌండేషన్ చైర్మన్, కవి పెండెం సత్యనారాయణ, మోత్కూరు ప్రజా భారతి సాహితి, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు, కవి దేవినేని అరవిందరాయుడు అన్నారు. బుధవారం మోత్కూరు ఉన్నత పాఠశాలలో ప్రజా భారతి ఆధ్వర్యంలో సభకు సంబంధించిన ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా భారతి గౌరవ అధ్యక్షులు ఎస్.ఎన్.చారి, ప్రధాన కార్యదర్శి వెంకన్న, పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు టి.మనోహరాచారి, ఎం.జయశ్రీ, కె.మహేందర్, గాయకుడు అశోక్ పాల్గొన్నారు.


ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సభ్యులు

### కాంగ్రెస్‌తో ఒరిగేది ఏమీ లేదు


కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట:** కాంగ్రెస్‌తో ఒరిగేది ఏమీ లేదని భవిష్యత్ బీఆర్‌ఎస్‌దేనని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఆత్మకూరు(ఎం) మండలం కరటికల్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జోగు ఆదినారాయణ, జోగు ముత్తయ్య, సంజీవ, కందుల యాదగిరి, చుంచు దయాకర్, అనిల్‌తో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోల సత్తయ్యగౌడ్, మాజీ సర్పంచ్ పెండం పురుషోత్తం, గ్రామశాఖ అధ్యక్షులు సైదులు, వార్డు సభ్యులు సుంచు చంద్రయ్య, సీనియర్ నాయకులు సోలిపురం రాంరెడ్డి పలువురు నాయకులు తదితరులున్నారు.

### బీజేపీకి గర్దాసు సురేష్ రాజీనామా

**రామన్నపేట :** బీజేపీ జిల్లాకార్యదర్శి, ఇంద్రపాలనగరం ఉపసర్పంచ్ గర్దాసు సురేష్ ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. 35 సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేసిన ఆయన పార్టీ అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను తప్పించడం, లిక్కర్‌స్కాం కేసులో కల్వకుంట్ల కవిత పట్ల ఉదాసీన వైఖరిని నిరసిస్తూ పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

### కాంగ్రెస్ ఆర్టీఐ నియోజకవర్గ అధ్యక్షుడిగా శ్రీకాంత్

**చౌటుప్పల్ :** కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ విభాగం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన తొర్పునూరి శ్రీకాంత్ నియమితులయ్యారు. బుధవారం కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సల్ల నరేష్‌కుమార్ నియామకపత్రాన్ని అందజేశారు. తన నియకమానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ పాల్వాయి స్రవంతి, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి రవీందర్, డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, శంకర్‌నాయక్, ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు ఇంద్రకుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

**మోత్కూరు :** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా తీపిరెడ్డి గోపాల్ రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రెగ్యులర్ ప్రధానోపాధ్యాయుడి నియామకంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన గోపాల్‌రెడ్డిని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మినర్సింహ రెడ్డి, జిల్లా డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, మోత్కూరు శాఖ ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేష్, బుస్సా రవి, రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లింగాల జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పొన్న మైత్రికి..**

**రాజాపేట :** ప్రభుత్వ మెడికల్ సీటు సాధించిన మండల కేంద్రానికి చెందిన పొన్న సంతోష్ బాలమణి దంపతుల కుమార్తె పొన్న మైత్రిని బుధవారం మోంటిసోరి పాఠశాల యాజమాన్యం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దశరథ, ప్రిన్సిపాల్ లలితాదేవి, నాయకులు గుర్రం నర్సింహులు, బెజుగం సంతోష్, జయశ్రీ పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**భూదాన్‌పోచంపల్లి :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, పీడీ భావన, శ్రీనివాస్, కవిత, శ్రీదేవి, సునిత పాల్గొన్నారు.

**విద్యార్థులు క్రీడల్లో రాణించాలి**

**బొమ్మలరామారం:** విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీహైస్కూల్లో బుధవారం మండలస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, సర్పంచ్ సంగిశెట్టి వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు నాగార్జున, ఎస్ఐ, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ వెంకటేశ్, ఫిజికల్ డైరెక్టర్లు నర్సింహ, మహేశ్, శ్రీనివాస్, చంద్రమౌళి, ఉపేంద్ర, కవిత, శీనయ్య, ఉపాధ్యాయులు సునీత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**గుండాల :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్, పీఈటీలు ఎ.నర్సిరెడ్డి, అమర్, మహేష్, ఆశాభేగం, సంధ్యారాణి, అంజలి, రమేష్ పాల్గొన్నారు.


బొమ్మలరామారం: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ

# భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు

**సాక్షి నెట్‌వర్క్ :** గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా నెలకోల్పిన గణనాథుల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాంబియా దేశంలో లూసాకా పట్టణంలో డ్రిల్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి వేడుకల్లో చౌటుప్పల్ వాసులు పాల్గొని పూజలు చేశారు.


భువనగిరి : గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న డీసీపీ రాజేష్ చంద్ర


జాంబియా దేశంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న చౌటుప్పల్ వాసులు


భూదాన్‌పోచంపల్లి : గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

## సంక్షిప్త సమాచారం

**మున్సిపల్ కమిషనర్‌కు వినతి**

**చౌటుప్పల్ :** మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని కట్చీర్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ బండమీది మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.సతీష్, పి.మల్లేష్, సీహెచ్.నవీన్ కుమార్, స్వామి, ఎం.సతీష్, రఘు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని సర్వే నెంబర్ 43లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ ఆ గ్రామస్తులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎర్ర నర్సింహ, పిల్ల బుచ్చయ్య, ఎర్ర గణేష్, ఊదరి రంగయ్య ఉన్నారు.

**ఆర్థికసాయం అందజేత**

**వలిగొండ :** మండలంలోని సంగెం గ్రామానికి చెందిన రావు కరుణాకర్ ఇటీవల మృతిచెందాడు. పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో లక్ష ముప్పై రెండు వేల రూపాయల ఆర్థికసాయాన్ని బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. అదే గ్రామానికి చెందిన నరసింహకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సురకంటి వెంకట్ వెంక రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, మెగుళ్ల శ్రీనివాస్, కీసర రాంరెడ్డి పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన కందుకూరి గణేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. సర్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. పైళ్ల ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, లింగాల మధు, శివశంకర్, సుమన్, మల్లేశ్, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

**ఆలయ అర్చకుడు మృతి**

**రాజాపేట :** మండలంలోని రఘునాథపురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకుడు శ్రీ కృష్ణమాచార్యులు (55) బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 7 సంవత్సరాలుగా ఆలయ అర్చకుడిగా పనిస్తున్నారు. ఆయన మృతదేహాన్ని సర్పంచ్ శ్రవణ్‌కుమార్, ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, ఆలయ ట్రస్టు సభ్యులు నివాళులర్పించారు.

**కొండ రాములు మృతికి సంతాపం**

**బీబీనగర్:** మండల కేంద్రానికి చెందిన కొండ రాములు అడ్డగూడూరు మండలంలోని బుధవారం జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందడంతో పట్టణంతో పాటు పలు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. రాములు 10ఏళ్లకు పైగా మండలంలోని బీబీనగర్, కొండమడుగు, బ్రహ్మణపల్లి, వెంకిర్యాల, పడమటిసోమారం, రావిపహాడ్ తదితర గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ఆయన మృతికి మండల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సంతాపం తెలిపారు.

**బాతరాజు బొందయ్యకు నివాళి**

**వలిగొండ :** మండలంలోని సంగం గ్రామానికి చెందిన బొందయ్య మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం బొందయ్య మృతదేహంపై పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, కేసరి రామ్ రెడ్డి, శివకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఒకరికి తీవ్ర గాయాలు**

**వలిగొండ :** రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వలిగొండ మండలకేంద్రానికి చెందిన సోమనబోయిన బలరాం తన స్కూటీ పై భువనగిరి నుంచి వలిగొండకు వస్తున్నాడు. ఈ క్రమంలో ఏదుళ్లగూడేనికు చెందిన మునుకుంట్ల బాలశెట్టి సైకిల్‌పై వలిగొండ నుంచి స్వగ్రామానికి వెళుతుండగా ఎదురెదురుగా స్కూటీ ఢీకొట్టింది. ప్రమాదంలో బాలశెట్టికి తీవ్రగాయాలయ్యాయి. అతడిని 108వాహనంలో భువనగిరి ఆస్పత్రికి తరలించారు.

**ఎమ్మెల్సీ కవితను కలిసిన నాయకులు**

**భువనగిరి :** పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టేందుకు పోరాడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బుధవారం హైదరాబాద్‌లో భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు సుజీత్‌రావు కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఆమెను కలిసిన వారిలో నాయకులు శ్రీకాంత్, శ్యామల, నవనీత తదితరులు ఉన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** మహిళా రిజర్వేషన్ సాధనకు కృషి చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో ఆమెను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసర్ల మహిపాల్‌రెడ్డి, పీసర్ల రవీందర్‌రెడ్డి, మేకల రవీందర్‌రెడ్డి, బొక్క వెంకట్‌రెడ్డి, వంగేటి లింగారెడ్డి పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది**

**మోత్కూరు :** బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హామీలపై బీఆర్‌ఎస్ అబద్ధపు ప్రచారం చేస్తుందన్నారు.

### ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

**ఆలేరురూరల్ :** ఆలేరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరులో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, మొరిగాడి శేఖర్, చెక్క వెంకటేష్, వెంకటస్వామి, సలీం, ఖుర్షీద్‌పాషా, నరేష్, రవి, సత్యం, కుమార్ పాల్గొన్నారు.

### బస్టాండ్ ప్రవేశద్వారంలో బోర్డు ఏర్పాటు చేయాలని వినతి

**భువనగిరి :** ఆర్టీసీ బస్టాండ్ ప్రవేశద్వారంలో బోర్డు ఏర్పాటు చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అతహర్ అన్నారు. బుధవారం బస్టాడ్ కంట్రోల్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్టాండులోకి వేరే ఇతర వాహనాలు రానివ్వకుండా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలను అరికట్టాలని కోరారు.

### చెల్లని చెక్కులిచ్చారని రైతుల ఆందోళన

**తుర్కపల్లి :** చెల్లని చెక్కులిచ్చారని బాధిత రైతులు బుధవారం తుర్కపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి ఆందోళన చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలో సర్వే నంబర్ 72లో 78 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్క్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా భూములిచ్చిన 42 మందికి ప్రభుత్వం వారం రోజుల క్రితం చెక్కులిచ్చింది. డ్రా చేయడానికి బ్యాంకుకు వెళ్లగా ఖాతాలో డబ్బులు లేకపోవడంతో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి ఆందోళన చేశారు. తహసీల్దార్‌ను వివరణ కోరగా సాంకేతిక లోపంతో సమస్య వచ్చిందని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. కొంతమంది డబ్బులు తీసుకున్నారని తెలిపారు.

### చేనేత మిత్ర పథకం అందరికీ వర్తింపజేయాలి

**భూదాన్‌పోచంపల్లి :** చేనేత మిత్ర పథకం అందరికీ వర్తింపజేసే విధంగా చర్య తీసుకోవాలని పోచంపల్లి పద్మశాలీ చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ అన్నారు. బుధవారం జిల్లా చేనేత జౌళిశాఖ ఏడీ విద్యాసాగర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపాధ్యక్షుడు బోడ దయానంద్, బాలశంకర్, కోశాధికారి బొమ్మ హరిశంకర్, భారత భూషణ్ పాల్గొన్నారు.

### అత్తపై దాడి చేసిన కోడలిపై చర్యలు తీసుకోవాలి

**భువనగిరి :** అత్తపై చీపురు కట్టతో దాడి చేసిన కోడలిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ అమరేందర్, సీఐ సుదీర్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట వెంకటేశం, సత్యనారాయణ, నర్సింగ్‌రావు ఉన్నారు.

### ఇరువర్గాలపై కేసు

**మోటకొండూర్:** పరస్పరం దాడికి పాల్పడిన ఇరువర్గాలపై బుధవారం మోటకొండూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మండలం చామాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు చంద్రారెడ్డి తన భార్య కొడుకుతో వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. ఇదే మండలం చాడ పిట్టల గూడెం గ్రామానికి చెందిన జైపాల్, రాజు, అక్బర్, లక్ష్మీలు వన్యప్రాణుల వేటకు అక్కడికి వచ్చారు. దీంతో ఇక్కడకు ఎందుకు వచ్చారు అని అడిగే క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణ పడ్డారు. దీంతో ఏనుగు చంద్రారెడ్డి ఫిర్యాదుతో జైపాల్, అక్బర్, రాజు, లక్ష్మీలపై అలాగే రాజు ఇచ్చిన ఫిర్యాదుతో చంద్రారెడ్డి అతడి కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తేజంరెడ్డి తెలిపారు.

### భువనగిరిలో లఘు చిత్రం చిత్రీకరణ

**భువనగిరి :** పట్టణంలోని శృతినగర్‌లో తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య సలహాదారు సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం లఘు చిత్రం చిత్రీకరణను ప్రారంభించారు. క్షణికావేశంతో తీసుకునే నిర్ణయాలు వివాహ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాయనే సందేశాన్ని చూపించే విధంగా చిత్రం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య, నటీనటులు పాల్గొన్నారు.